08ATP27_08ATP27.qxd 24-07-2025 PM 10:38 Page 1



# కన్నుల పండుగగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలు



కళ్యాణదుర్గం, జూలై 24 ప్రభాతవార్త: తొగట వీర క్షత్రియుల వంశోద్భవుల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంపోత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కళ్యాణదుర్గం మండల పరిధిలోని మల్లేపల్లి, పట్టణములోని బోయ వీధిలో ఉన్న శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయాలలో జయంతోత్సవాల సందర్భంగా ప్రాతఃకాలమున పవిత్ర గంగాజల పంచామృత అభిషేకాలను నిర్వహించి విశేష అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు విశేషంగా హాజరయ్యారు. శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలకు విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. మల్లెపల్లి గ్రామములో ధర్మవరం ఓబులేసు, కళ్యాణదుర్గం కండే ప్రకాష్, కళ్యాణదుర్గంలో ఆలయ కమిటీ చైర్మన్ నాగరాజు, పాలకవర్గం పాల్గొన్నారు.

# రెండు నెలలుగా తాగునీరు సరిగా రాలేదంటూ మహిళల నిరసన...!



తాగునీరు రాలేదంటూ మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళల నిరసన

ధర్మవరం,జూలై 24(ప్రభాతవార్త) పట్టణంలోని శాంతినగర్ గ్యాస్ గోడౌన్ వద్ద గత రెండు నెలలుగా తాగునీరు సక్రమంగా రాలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మహిళలు మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన చేపట్టారు. గత రెండు నెలల నుంచి ఐదారు రోజులకొకసారి తాగునీరు వస్తోం దని, అది కూడా చిన్నగా వస్తున్నాయన్నారు. కనీసం మోటార్లు వేసిన కూడా నీరు రాలేదని, దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు పేర్కొన్నారు. గతం లో కనీసం చేతిపంపులైనఉండేవిన, కొళాయి నీరు రానప్పుడు వాటి ద్వారా తెచ్చుకునే వాళ్లమన్నారు. ప్రస్తుతం అవి కూడా లేవన్నారు. తాగునీరు వచ్చేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్ వద్దకు వెళ్లి తాగునీటి సమస్య గురించి మహిళలు చెప్పడంతో తాగునీటి సమస్య రాకుండా వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలపడంతో వెనుతిరిగివెళ్లారు.

# రైతు ఆత్మహత్యపై విచారణ

పుట్లూరు, జూలై 24 ప్రభాతవార్త



విచారణ చేపడుతున్న దృశ్యం

మండలంలోని బాలాపురం గ్రామానికి చెందిన రామాంజులరెడ్డి అనే రైతు అప్పుల భాధ తాళలేక గత నెల 4వ తేదీన రైలు కింద పడి ఆత్మహత్య చేసుకొన్న సంఘటన విధితమే. కాగా ఈ విషయమై మండల తహశీల్దార్ శేషారెడ్డి, వ్యవసాయాధికారి కాత్యాయని భాధిత కుటుంబసభ్యులను విచారించారు. నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. మదన్‌మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీటి కోసం పోస్ట్‌కార్డుల ఉద్యమం





ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

పుట్లూరు, జూలై 24 ప్రభాతవార్త ఆర్డీటి ఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ పుట్లూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటి మద్దతుదారులు గురువారం చేపట్టిన లక్ష పోస్టుకార్డుల ఉద్యమంలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. పుట్లూరు మండలం ఇన్‌చార్జ్ గోవిందప్ప, మద్దతుదారులు అంజనప్ప, దేవి, లక్ష్మీనారాయణమ్మ, ధన ఆంజనేయులు, రామాంజనేయులు, రఘువీరుడు, జిల్లా ఉన్నత పాఠశాల, కెజిబివి విద్యార్థులతో పాటు స్థానికులు ర్యాలీగా ఆర్డీటి ఏఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయాలని పోస్ట్‌కార్డుల్లో వ్రాసి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు పోస్ట్ పంపారు. ఆర్డీటి ఏఎఫ్‌సిఆర్ఏ రెన్యువల్ చేయకపోవడంతో పేదలు తీవ్రంగా నష్టపోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సేవ్ ఆర్డీటి కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# తూతూమంత్రంగా గ్రామసభలు నిర్వహించకండి

## -ఎంపిడిఓ అలివేలమ్మ

పుట్లూరు, జూలై 24 ప్రభాతవార్త బంగారు కుటుంబాలకు సంబంధించిన గ్రామసభలు తూతూ మంత్రంగా నిర్వహించకుండా గ్రామాల్లో ముందస్తుగా అందరికి తెలిసేలా దండోరా వేయించి సభలునిర్వహించాలని ఎంపిడిఓఅలివేలమ్మ సచివాలయం ఉద్యోగులకు సూచించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బదిలీపై కొత్తగా వచ్చిన సచివాలయం ఉద్యోగులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఉదయం 10.30 గంటలకు బయోమెట్రిక్ వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ అలివేలమ్మ

# మీ సమస్యమా బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పరిటాల శ్రీరామ్...!

## ప్రజా సమస్యల పరిష్కారంకోసం పరిటాల శ్రీరామ్ సరికొత్త ప్రయత్నం...!

ధర్మవరం,జూలై24(ప్రభాతవార్త) ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తైన సందర్భంగా సుపరిపాలనతొలి అడుగు కార్యక్రమం ధర్మవరం నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతోంది. ఇప్పటికే జిల్లాలో ధర్మవరం అగ్రస్థానంలోఉంది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి పలు రకాల సమస్యలు శ్రీరామ్ తో పాటు టీడీపీ నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వీటి పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించాలని శ్రీరామ్ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ తో పాటు పలు విభాగాల అధికారులను కూడా భాగస్వామ్యం చేయనున్నట్లు చెప్పారు. మొదట ధర్మవరం నియోజరవర్గంలో ప్రతి రోజు నాలుగు సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. అన్ని చోట్ల శ్రీరామ్ స్వయంగా పాల్గొనబోతున్నారు. ముందుగా



పరిటాల శ్రీరామ్ ఫైల్ ఫోటో

శుక్రవారం రోజు 7, 8వ వార్డులలో ప్రారంభించనున్నారు. పట్టణంలోని శివానగర్ లో ఉన్న శివాలయంలో శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఏడు కొళాయిల పార్కు వద్ద ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నారు.ఈ కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంతో పాటు మిగిలిన నాలుగు మండలాల్లో కూడా నిర్వహించబోతున్నారు. ఇందుకు సంబంధించి రూరల్ మండల నాయకులతో శ్రీరామ్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆ రోజు మనం ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అడిగామని.. ఈ రోజు ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. మన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను కూడా మనం పట్టించుకోకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. మనం ఏ సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నది ముందే ఆటోల ద్వారా చాటింపులు వేయించి.. వీలైనంత ఎక్కువ మంది నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు పక్కన పెట్టి.. మన నియోజకవర్గంలో మనం ఎంత వరకు వీరి సమస్యలు తీర్చగలమన్నది చూడాలన్నారు. ఇది ప్రజలకు, మనకు మధ్య బంధాన్ని మరింత పెంచుతుందని శ్రీరామ్ అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త ఇందులో భాగస్వామ్యులు కావాలని.. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకుని.. మీ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.

# పావగడ లో నేటి నుంచి శ్రావణమాసం ఉత్సవాలు

పావగడ, జులై 24 ప్రభాతవార్త పావగడలో అత్యంత ప్రసిద్ధిగాంచిన శనీశ్వర స్వామి శ్రావణమాసం ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రావణమాసం ఉత్సవాలను పురస్కరించుకొని శనీశ్వర స్వామి దేవస్థానాన్ని అత్యంత వైభవంగా ముస్తాబు చేశారు. శనీశ్వర స్వామి దేవస్థానం గోల్డెన్ టెంపుల్ గా భక్తులను ఆకర్షించుకుంటోంది. శ్రావణమాసంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి శ్రావణ శనివారం భక్తులు అదే సంఖ్యలో పాల్గొని తమ ముడుపులను స్వామివారికి సమర్పించుకుంటాడు. ఈ ఉత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఎస్ఎస్‌కె సంఘం పదాధికారులు తెలిపారు.

# రైతులు బీమా పథకాలపై అవగాహన కలిగి ఉండాలి

## -మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా

యాడికి, జూలై 24 ప్రభాతవార్త రైతులు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సరికొత్త పంటల బీమా పథకంలో భాగంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పునర్నిర్మించిన వాతావరణ పంటల బీమాలపై అవగాహన కలిగి వుండాలని గురువారం మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా తెలిపారు. రైతుల అభివృద్ధి కోరుతూ ప్రవేశపెట్టిన ఈ పథకాలపై రైతులు అవగాహన కలిగి వుండాలన్నారు. ఈనెల 31వ తేదీలోపు రైతులు వేసిన పంటలకు పంట బీమాను చేయించుకుని పంట నష్టపోయినప్పుడు ఆర్థికంగా ప్రభుత్వం నుండి సాయం పొందవచ్చున్నారు. రైతుకు ప్రీమియం భారాన్ని అతి తక్కువగా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కంది, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ, పత్తి తదితర పంటలకు సంబంధించి ప్రీమియం నామమాత్రంగా వున్నట్లు ఆయన తెలిపారు. రైతులు అవగాహన కలిగి వుండి రైతు సేవా కేంద్రంలో గాని, మీసేవ కేంద్రాల్లో గాని సర్వీస్ కేంద్రాల్లో గాని పంట బీమా చేయడానికి ప్రీమియం చెల్లించాలని, దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం పంట వేసిన ధృవపత్రం, ఆధార్, బ్యాంకు ఖాతా తప్పనిసరిగా తీసుకువెళ్లాలని బీమా చెల్లించిన తర్వాత రసీదును తీసుకొని వివరాలను సరిచూసుకోవాలని వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా రైతులకు తెలియచేశారు.

# పుట్లూరు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

పుట్లూరు, జూలై 24 ప్రభాతవార్త వైసిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు గురువారం పుట్లూరు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని రంగరాజుకుంట, కుమ్మనమల, రంగినేపల్లి, కొండుగారికుంట గ్రామాల్లో గడప గడపకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పుట్లూరు మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొని చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ పత్రాన్ని ప్రజలకు అందచేస్తూ మోసపు హామీలను తెలియ చేయడం జరిగింది. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ చేసిన మోసాన్ని వివరిస్తు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎలా వుంది చంద్రబాబు పాలన ఎలా వుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రమణయాదవ్, కార్య నిర్వాహక సభ్యుడు నరసింహా రెడ్డి, ఎంపిటిసి లక్ష్మీరంగమ్మ, సర్పంచు శ్రీదేవి, నాయకులు మద్దిపల్లి ప్రభాకర్‌రెడ్డి, పొన్నపాటి రామాంజనరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నారాయణస్వామి, పెద్దిరాజు, రామకృష్ణ, మారుతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ




వాహనాలను తనిఖీ చేస్తున్న సిఐ

తాడిపత్రిటౌన్, జూలై 24 ప్రభాతవార్త తాడిపత్రి పట్టణ సమీపంలోని అనంతపురం బైపాస్‌రోడ్డు, కడప రోడ్డులో గురువారం తాడిపత్రి రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. అతివేగంగా వాహనం నడపరాదన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సి, లైసెన్స్ కలిగి వుండాలని ఆయన వాహనదారులకు సూచించారు.

# అప్పుల బాధ తాళలేక యువరైతు మృతి

చెన్నైకొత్తపల్లి, జులై 24 ప్రభాతవార్త చెన్నేకొత్తపల్లి మండలం, నామాల గ్రామానికి చెందిన యువరైతు రామ్మూర్తి (35) బుధవారం అప్పుల బాధ తాళలేక విషపు ద్రావకం సేవించి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే నామాల గ్రామానికి చెందిన రామ్మూర్తి వ్యవసాయం చేసుకుంటూ కాయగూరలు పండించుకుని జీవనం సాగించేవాడు. కుటుంబ పోషణ నిమిత్తం పంట పెట్టుబడుల కోసం, అప్పులు చేశాడు. చేసిన అప్పులు అధికమవడంతో అప్పులు తీర్చలేమన్న భయంతో బుధవారం తన ఇంటిలో ఉన్న పురుగుల మందును సేవించాడు. విషయం తెలుసుకున్న స్థానికులు ధర్మవరం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు కర్నూల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడు తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ ఉండేవాడు. గురుమూర్తికి భార్య ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు.

# ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీలు వేగవంతం చేయాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

యాడికి, జూలై 24 ప్రభాతవార్త ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీలు వేగవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కమలపాడు, కోన ఉప్పలపాడు, వేములపాడు గ్రామాల్లో గురువారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆగస్టు 17వ తేదీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అనంతపురం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలను కోరారు. చిన్న సుబ్బారావు, వెంగళ శ్రీనివాసులు, హరి, గోపాల్, మంజునాథ, ఆదినారాయణ, సర్పంచు రామలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాదిగల సామాజిక వర్గానికి వారి అభివృద్ధికి చేయాల్సిన వివిధ కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు జానకిరాముడు, నల్లప్ప, విజయ్, మహేంద్ర, గణేష్, విష్ణు, కర్ణ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పుల్లయ్య, నరసింహులు, రామాంజనేయులు, సూర్యుడు, చిన్నరాముడు, శంకర, శేఖర్, మహేష్, రవికుమార్, వెంకటేష్, బాలుడు, కుళ్లాయప్ప, కంబగిరిస్వామి, గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

# 5 మంది జూదరులు అరెస్ట్ - రూ.20,600 స్వాధీనం

పెద్దవడుగూరు, జూలై 24 ప్రభాతవార్త



జూదరులను అదుపులోకి తీసుకున్న దృశ్యం

మండలంలోని దిమ్మగుడి గ్రామ పరిసరాల్లో వున్న చౌడమ్మ గుడి వద్ద పేకాట ఆడుతున్న వారిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 20,600 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట, మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే 9440796826కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలియచేశారు.

# రేషన్ పంపిణీపై సమావేశం

పుట్లూరు, జూలై 24 ప్రభాతవార్త రేషన్ పంపిణీపై మండల స్టోర్ డీలర్లు, విఆర్‌ఓలతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ శేషారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటివద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26వతేదీ నుండి 31వ తేదీలోపు మండలంలోని 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటివద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేయాలని ఈ సందర్భంగా ఆయన వారికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్‌డిటి రాజా, విఆర్‌ఓలు, డీలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శేషారెడ్డి

# సమాజాన్ని మేలుకొల్పే వారే వైతాళికులు...!



ప్రపంచ మానవాళి మహనేస్తాలు చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపల్

ధర్మవరం, జూలై 24(ప్రభాతవార్త) సమాజాన్ని మేలుకొల్పే వారే వైతాళికులు అని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సమాజాభివృద్ధికి కొత్తబాటలు వేసిన 102 మంది ప్రపంచ మేధావులతో కూడిన వైతాళికుల చిత్రపటాన్ని ఆయన గురువారం ఆవిష్కరించారు. చిత్రపటాన్ని అదే కళాశాలలో పనిచేస్తున్న రాజనీతి శాస్త్ర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్ నాయక్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ చిత్రపటంలోని మహనీయులచే ప్రేరణ పొంది ప్రతి విద్యార్థి తమ జీవితాలను స్ఫూర్తిదాయకంగా మలచుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందులో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అల్బర్ట్ ఇన్‌స్టీన్, మహాత్మాగాంధీ, మదర్ తెరీసా, ఆల్బర్ట్ నోబెల్, నెపోలియన్ బోనపార్టీ, రవీంద్రనాథ్ ఠాగూర్,లనిన్ వంటి కవులు, రచయుతలు, కళాకారులు,సంఘసంస్కర్తలు. సామాజిక శాస్త్ర, సాంకేతిక, వైజ్ఞానిక, క్రీడా, వ్యాపార, ఆర్థిక విద్యావేత్తలతో కూడిన మానవాళి మహనేస్తాలు తదితర మేదావులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చిట్టెమ్మ, త్రివేణి, షమీవుల్లా, పావని, హైమావతి, వెంకటలక్ష్మి, తాహీర్‌అలీ, ఆనంద్, మీనా, ధనుంజయ,అధ్యాపకులు పాల్గొన్నారు.

# దేవాలయం నిర్మాణానికి నిధులు మంజూరు

## -జె.సి ఫ్యామిలీకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

పెద్దవడుగూరు, జూలై 24 ప్రభాతవార్త మండల కేంద్రంలో శ్రీపేట ఉమామహేశ్వర దేవాలయం నిర్మాణం కొరకు దేవాదాయ శాఖ నుండి 96 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. నిధులు మంజూరుకు కారణమైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డికి పెద్దవడుగూరు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

# గంగానదిలో కలిపిన సర్వ కుల శల్య భస్మం



గంగానదిలో భస్మం కలిపేందుకు వెళుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూలై 24 ప్రభాతవార్త ఆషాఢమాస అమావాస్యను పురస్కరించుకుని గురువారం ప్రయాగ (త్రివేణి సంగమం), కాశీలోని గంగానదిలో తాడిపత్రి సర్వ కుల శల్య భస్మం కలపడం జరిగింది. తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది సమీపంలోని రుద్రభూమి నుండి సమస్త హిందూ బంధువుల ఏకాభిప్రాయం మేరకు మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గత మంగళవారం ప్రత్యేక వాహనంలో కాశీకి సర్వ కుల శల్య భస్మంను తీసుకెళ్లారు. అక్కడ వేదపండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి తాడిపత్రి నుండి తీసుకెళ్లిన భస్మాన్ని గంగానదిలో కలిపారు. చనిపోయిన వారి ఆత్మ శాంతి కోసం సమస్త హిందూ బంధువుల కోరిక మేరకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు కైలాస మోక్ష ధామం కమిటీ సభ్యులు తెలిపారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది.

# పేదరిక నిర్మూలన లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలి

## -30వవార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున



కార్యక్రమంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ మల్లికార్జున

తాడిపత్రిటౌన్, జూలై 24 ప్రభాతవార్త పేదరిక నిర్మూలన లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని 30వవార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "బంగారు కుటుంబం - మార్గదర్శి"పై వార్డు సభ కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు 30వ వార్డు భగత్‌సింగ్‌నగర్‌లోని మహిళా వసతి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లికార్జున మాట్లాడుతూ రాబోవు ఐదు సంవత్సరాల్లో మన రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించే ముఖ్య ఉద్దేశంతో ప్రతి వార్డులోని అత్యంత పేదవారిలో దిగువ నుండి 20 శాతం కుటుంబాలను ఎంపిక చేసుకుని వారిని వార్డులో ఆర్థికంగా ఉత్తమ స్థితిలో వున్న ఎగువ నుండి 10 శాతం మంది దత్తత తీసుకునే విధంగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియచేశారు. ఇందుకు వార్డులోని ప్రజలందరూ సహకరించి, కూటమి ప్రభుత్వ సంపూర్ణ పేదరిక నిర్మూలన లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇందులో భాగంగా అర్హత కలిగిన మొత్తం పది కుటుంబాలను పి4 పథకంలో ఎంపిక చేయడం జరిగిందని అందులో మొట్టమొదటగా కంబగాల సుంకమ్మను ఎంపిక చేసుకొని ఆమెకు కావాల్సిన కనీస అవసరాలను ఏర్పాటు చేస్తామని కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, సచివాలయ సిబ్బంది బాధ్యతగా తీసుకొని సహాయం చేస్తామని ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

తాడిపత్రిటౌన్, జూలై 24 ప్రభాతవార్త తాడిపత్రి పట్టణంలోని వడ్లపాలెంలో వెలసిన శ్రీకాళికాదేవి అమ్మవారి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ అమావాస్యను పురస్కరించుకుని ఉదయం అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీకాళికాదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

06ATP27_06ATP27.qxd 24-07-2025 PM 10:15 Page 1



# నెరమెట్ల గ్రామంలో రీసర్వే గ్రౌండ్ వాలిడేషన్ తనిఖీ

**-హాజరైన సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ పి.హరికృష్ణ**

**-రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సందేహాల నివృత్తి**



సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డెప్యూటీ డైరెక్టర్ పి.హరిక్రిష్ణను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**

ఫేజ్-2లో భూముల రీసర్వే జరుగుతున్న మండల పరిధిలోని నెరమెట్ల గ్రామంలో గ్రౌండ్ వాలిడేషన్‌ను గురువారం సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డెప్యూటీ డైరెక్టర్ పి.హరికృష్ణ తనిఖీ చేశారు. గ్రామంలో రెండు నెలల



గ్రామంలోని రైతులతో రీ సర్వేపై మాట్లాడుతున్న అధికారులు

నుండి జరిగిన గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తికాగా దీనిపై గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన రైతుల సర్వే వివరాలను వెల్లడించి వారి సందేహాలను నివృత్తి చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న భూమి, రికార్డుల్లో ఉన్న భూమికి మధ్య వ్యత్యాసాలను రైతులకు కూలంకుశంగా వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఐఓఎస్ టీఎఫ్ పి.వి.గుప్త, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, రీసర్వే డీటీ పవన్, గుంతకల్లు డీఐఓఎస్ బి.చంద్రశేఖర్‌రెడ్డి, మండల ల్యాండ్ సర్వేయర్ ఆఫీసర్ ఆర్.డి.రత్నాకర్‌బాబు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టి.రామక్రిష్ణ, వీఆర్‌వో నారాయణస్వామి, విలేజ్ సర్వేయర్లు మహబూబ్‌బాషా, జయరామ్, భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అన్నదాన సుఖీభవ సాయం వెంటనే విడుదల చేయాలి

**-ఏపీ రైతు సంఘం డివిజినల్ నాయకులు బి.జ్ఞానమూర్తి**

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**




విలేఖరులతో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం డివిజినల్ నాయకులు బి.జ్ఞానమూర్తి

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నదాత సుఖీభవ సాయం వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజినల్ నాయకులు బి.జ్ఞానమూర్తి డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీను రాష్ట్ర ప్రభుత్వం ఏడాది గడిచిపోయినా అమలు చేయకపోవడం సరైంది కాదన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ పంట కాలం ప్రారంభంలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో 20వేల రూపాయల చొప్పున అన్నదాత సుఖీవన సాయం జమ చేస్తామని చెప్పారని సీజన్ ప్రారంభమై 2 నెలలు గడిచిపోతున్నా అతీగతి లేదన్నారు. దీంతో పంట పెట్టుబడులకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆగస్టు నెల ప్రారంభం లోపైనే అన్నదాత సుఖీభవ సాయం అందిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# పాల శీతల కేంద్రంలో ఉన్న మెటీరియల్‌ను ఎత్తుకెళ్లండి

**వ్యవసాయ కార్యాలయంలో పనులకు గదులు లేక ఇబ్బందులు**

**అగళి, జులై 24 ప్రభాతవార్త**



పాలశీతలీకరణ వస్తువులు గదిలో వేసిన దృశ్యం

మండల కేంద్రం మైన అగళి వ్యవసాయ కేంద్రంలో గతంలో పాలశీతలీ క రణ కేంద్రాన్నినడి పారు. గత ఐదేళ్లుగా పాలశీతలీకరణ లేకపోవడంతో వ్యవసాయ కార్యాలయం నిర్వహిస్తున్నారు. అది ఒరిజినల్‌గా వ్యవసాయ శాఖ కార్యాలయమే. అప్పుడు స్థలం లేకపోవడంతో ఆ వ్యవసాయ కార్యాలయాన్ని పాలశీతలీకరణ కేంద్రానికి ఇచ్చారు. గత ఐదేళ్లుగా పాల శీతలీకరణ మెటీరియల్ వ్యవసాయ కార్యాలయంలో పడి ఉన్నందున అది ఉపయోగకరంగా లేదు, చిన్న గదిలో ఏఓ కార్యాలయం నెట్టుకొస్తున్నారు. పాతబడిన పాలశీతలీకరణ మెటీరియల్‌ను తీసుకెళ్తే అక్కడ వ్యవసాయ కార్యాలయానికి ఎరువుల,విత్తనాలు, పనిముట్లు లాంటివి గదిలోఉంచుకుని రైతులకు సరఫరాచేయడానికి వినియోగించుకుంటామన్నారు. ఆమెటీరియల్‌ను ఎత్తుకెళ్లాలని పాల శీతలీకరణం నిర్వహించే వారికి ఏఓ నాగరాజు, జడ్పిటిసి ఉమేష్ తదితరులు తెలిపారు.

# అపరిశుభ్రంగా బాలికల హాస్టల్

**- ఆకస్మికంగా సందర్శించిన ఎన్ఎస్ గేట్ వైద్యాధికారి రవినాయక్**

**చెన్నేకొత్తపల్లి, జులై 24 పభాతవార్త**



బాలికల హాస్టల్‌ను సందర్శిస్తున్న వైద్యాధికారి రవినాయక్

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, బాలికల, హాస్టల్ అపరిశుభ్రంగా ఉందని ఎన్ఎస్ గేట్ వైద్య అధికారి రవినాయక్ అన్నారు. బుధవారం ఎన్ఎస్ గేట్



వైద్యాధికారి రవి నాయక్, వైద్య సిబ్బంది, చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్‌ను సందర్శించారు. అన్నం వండిన గంజినీరు వ్యర్థ నీరు బయటికి వెళ్తున్న తీరును గమనించారు, హాస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు నిద్రించే గదులను అలాగే టాయిలెట్స్‌ను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం సంబంధిత ప్రిన్సిపాల్ తో డాక్టర్ రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ.. హాస్టల్లో గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా టాయిలెట్స్ మెయింటినెన్స్ అస్తవ్యస్తంగా ఉందని సరిగా లేదని వీటిని సక్రమంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు, ఈ సందర్భంగా డాక్టర్ రవినాయక్ మాట్లాడుతూ..బాత్రూంలో అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా హాస్టల్ గదులను అలాగే బాత్రూంలను తరచు శుభ్రంగా ఉండేల చర్యలు తీసుకోవాలని, ఇలా ఆపరిశుభ్రత వల్ల విద్యార్థులు వ్యాధులు భారీ పడే అవకాశం ఉందని అన్నారు.

# ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర 10710 కోట్ల తో అభివృద్ధి

**మడకశిర జులై 24 ప్రభాతవార్త:**



బీజేపీ చంద్రశేఖర్

కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే శాసన సభ్యులు ఎం ఎస్ రాజు పట్టుదల కృషితో మడకశిర నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రూపాయలు 10710 కోట్ల తో మడకశిర నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వైసీపీ నాయకులకు ఈ అభివృద్ధికి సంబందించిన శ్వేతపత్రాలను విడుదల చేయడం జరిగిందన్నారు. దీని పైన ఎవరికీ ఎటువంటి సందేహాలు ఉన్న ఆయా ప్రభుత్వం శాఖల అధికారుల దగ్గర తెలుకోవచ్చని వైసీపీ నాయకుల కు సవాల్ విసిరారు. అలాగే గత ఐదు సంవత్సరములలో నియోజకవర్గానికి మీరు ఏం చేశారని ప్రగల్భాలు పలుకుతున్నారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో పెద్ద పని నుండి చిన్న పని వరకు అలాగే పెద్ద ఉద్యోగం నుండి చివరకు అంగన్వాడీ వర్కర్ ఆయా ల పోస్టుల వరకు ప్రతి పనికి రేట్లను ఫిక్స్ చేసి వసూలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.సామాన్య ప్రజలకు చేతనైనంతా ఆర్థిక సహాయం సంక్షేమ కార్యక్రమాలు, మరియు ఒక సంవత్సరం కాలంలోనే మడకశిర నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలు ప్రవేట్ ఆసుపత్రులలో ఖర్చు చేసినటువంటి బిల్లులను ఐదు మండలాలలో దాదాపుగా ఒక కోటి 50 లక్షల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందించిన ఘనత ఎమ్మెల్యే కే దక్కుతుందని తెలిపారు. ఎమ్మెల్యే గురించి తెలుసుకొని మాట్లాడాలని గత మీ పాలనలో జరిగిన అవినీతి అక్రమాల గురించి ఎప్పుడైనా మాట్లాడారా వైకాపా ఇంచార్జ్ ఈరలక్కప్ప అది వైకాపా నాయకులకు కనబడలేదా కల్లుండి గుడ్డివారిలా వ్యవహరిస్తున్నారని, రాజకీయంతోనే చూడకుండా అభివృద్ధిని కూడా చూడాలని గ్రామాలకు వెళ్ళండి ప్రజలు ఏమనుకుంటున్నారో ఒకసారి వినాలని అన్నారు. ఎమ్మెల్యే చెప్పినట్టు మీరే ఎక్కడికి పిలిస్తే అక్కడికి ఎమ్మెల్యే వస్తారు చర్చలకు సిద్ధంగా ఉండండి ఎవరు ఏమి చేశారు ప్రజల మధ్యన పత్రికాముఖంగా చర్చించితే తెలుస్తుందని బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తెలిపారు.

# సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్లు విడుదల



సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిపిఐ నేతలు

**బత్తలపల్లి, జులై 24 ప్రభాతవార్త**

రెండు రోజులపాటు ధర్మవరంలో నిర్వహించనున్న సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్లను సిపిఐ నేతలు విడుదల చేశారు.గురువారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో సిపిఐ స్థూపం వద్ద సత్యసాయి జిల్లా రెండవ మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఈనెల 31,ఆగస్టు 1న రెండు రోజులపాటు జిల్లా మహాసభలు ఎన్టీఆర్ సర్కిల్ నందు నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల శాఖ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య,సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేశు,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు చిన్న పెద్దన్న,సాకే ఓబులేసు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బత్తల నాగభూషణ,రైతు సంఘం మండల కార్యదర్శి సాకే సత్తెప్ప,సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుండాల ఓబులేసు,సిపిఐ కార్యవర్గ సభ్యులు జయమ్మ, సత్యమయ్య,ఆంజనేయులు,రామాంజనేయులు,నారాయణ,కేశవరెడ్డి,బాలకిష్ట, రమిజా, ప్రభావతి, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు సమాజ వికాసానికి మూల స్తంభాలు

**వజ్రకరూరు జూలై 24 ప్రభాతవార్త**



గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్యవేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రంథాలయాలు సమాజ వికాసానికి మూల స్తంభాలు అని గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం వక్తలు ప్రసంగిస్తూ గ్రంథాలయాల విశిష్టతను వివరిస్తూ దేశంలోనే తొలిసారిగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. మేధావులు శాస్త్రవేత్తలు తరతరాలుగా సంపాదించిన అనుభవాన్ని , ఆలోచనలు గ్రంథాలయా లో గ్రంథాలుగా పొందుపరిచి వాటిని భవిష్యత్ తరాలకు అందిస్తారన్నారు. వీటి ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథ పఠనం అలవరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బెంజిమెన్, మహిళా పోలీసు పద్మావతి, జూనియర్ అసిస్టెంట్ శంకరయ్య, పంచాయతీ కార్యాలయ బిల్ కలెక్టర్ మణికంఠ, పాఠకులు శ్రీనివాసులు, వెంకటేష్, వలి ఆది, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దర్శన్ యాత్రకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

**ధర్మవరం రూరల్ జూలై 24 ప్రభాతవార్త**



భక్తులకు సమాచారం తెలియజేస్తున్న డిపో మేనేజర్ సత్యనారాయణ

శ్రావణమాసంలో హనుమాన్ దర్శనార్థం ధర్మవరం ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందని డిపో మేనేజర్ సత్యనారాయణ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి మంగళ, శని, వారముల లో మురడి, నేమకల్లు, కసాపురం, మూడు పుణ్యక్షేత్రాలు ఒకేరోజు దర్శనం చేసుకునే అవకాశాన్ని భక్తులకు ఆర్టీసీ అవకాశం కల్పిస్తుందని ఈనెల 26న, 29న, ఆగస్టు 2న, ఆగస్టు 5న, ఆగస్టు 9న, ఆగస్టు 12న, ఆగస్టు 16న, ఆగస్ట్ 19న, ఆగస్టు 23వ తేదీలలో ఆర్టీసీ రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ఈ పుణ్యక్షేత్రములు భక్తులు దర్శించుకునేందుకు రాను పోను టికెట్టు ధర పెద్దలకు 600 రూపాయలు పిల్లలకు 320 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల భక్తాదులు ఆన్లైన్ ద్వారా గాని, లేదా ఆర్టీసీ బస్టాండ్ నందు రిజర్వేషన్ కౌంటర్ నందు గాని టికెట్లను ముందుగా రిజర్వ్ చేసుకునే అవకాశం కలదని డిపో మేనేజర్ తెలిపారు. భగవంతుని సేవలో భక్తాదులు ఉంటే భక్తుల సేవలో ఆర్టీసీ సంస్థ ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9959225859, 73 82860418, కు గాని సంప్రదించాలని తెలిపారు.

# డి. చెర్లోపల్లి గ్రామంలో పర్యటించిన కేంద్ర బృందం



సచివాలయాన్ని సందర్శించిన కేంద్ర బృందం సభ్యులు

**బత్తలపల్లి, జూలై 24 ప్రభాతవార్త**

మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీని స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 ( శీశీబి 2025) లో భాగంగా కేంద్ర బృంద సభ్యులు గురువారం గ్రామములో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామములోని ఎంపియుపి స్కూల్, అంగన్వాడీ కేంద్రము, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మసీదు, గ్రామసచివాలయం, చెత్త సంపద కేంద్రము, గ్రామములో ఉన్న గృహాలును



చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం సభ్యులు

మరుగుదొడ్లును, నీటి వసతి, పరిసరాలు పరిశుభ్రతను, మురుగు నీటి వనరులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కేంద్ర బృంద సభ్యులు బి. రామచంద్ర, జిల్లా ఎస్. బి.ఎమ్. కొఆర్డినేటర్స్, వి. శ్రీనివాసులు, డి. సాయి నాథ్ బాబు, మండల అధికారులు ఎంపీడీఓ నరసింహనాయుడు, డి ప్యూటీ ఎంపీడీఓ కిష్టప్ప, ఏ ఈ ఈ ఆర్ డబ్లు ఎస్ ఆర్.జ్యోతి బాయి, గ్రామ సర్పంచ్ జి. రమాదేవి, పంచాయతీ సెక్రెటరీ ఎస్. నారాయణ స్వామి, ఎం. సి. ఒ. ఆదినారాయణ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి నీకు లేదు ఈరలక్కప్ప

**మండల తెదేపా శ్రేణులు**



విలేఖరుల సమావేశపు దృశ్యం

**అమరాపురం జులై 24 ప్రభాతవార్త**

మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండల తేదేపా కన్వీనర్ ఈ. కృష్ణమూర్తి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప్ప ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, జెడ్పిటిసి.పి.ఆర్ నరసింహామూర్తి, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, మండల క్లస్టర్ కోకన్వీనర్ చెన్నప్ప, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, ప్రసాద్ నాగోనపల్లి మంజునాథ్, దాదా పీర్ ,డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కనబడదాఅని అమరాపురం మండలంలో 13 నెలల్లో జరిగిన అభివృద్ధి, ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో జరగలేదంటూ దీనిపైబేరీజు వేసుకోవాలని వైసీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పై నిప్పులు చెరిగారు. మాట్లాడే టప్పుడు ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడు ఈరలక్కప్ప, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు గురించి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదన్నారు. సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ ప్రతి నిత్యం దశాబ్ద కాలంగా ప్రజల్లో ఉన్న నాయకుల గురించి నువ్వు మాట్లాడేది. వార్డుకు ఎక్కువ గ్రామ పంచాయతీ కి తక్కువ అన్నారు. మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ మా నాయకుడు ఎమ్మెస్ రాజు ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడినందుకు మీ వైకాపాపార్టీ ప్రభుత్వంలో పెట్టినకేసులే నని,నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరు లేక సింగనమల నుంచి పిలిపించుకున్నారా అని వెటకారంగా మాట్లాడతావా? మా నాయకుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెస్ రాజు ను మడకశిరకు పంపిస్తే అక్కున చేర్చుకొనిగెలిపించుకున్నామన్నారు. శివరుద్రప్ప, జడ్పిటిసి పి. ఆర్ నరసింహామూర్తి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్ మాట్లాడుతూమీ పార్టీలో అలాంటి సిద్ధాంతాలు లేవేమో కానీ మా తెలుగుదేశం పార్టీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకులు లోకేష్ బాబు ఆధ్వర్యంలో సంవత్సరాల కష్టపడితే ఎమ్మెస్ రాజుకి మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గా తెలుగుదేశం పార్టీలో టికెట్ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ, ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ నిద్ర గట్ట హనుమంతరాయ, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, మంజునాద్, నిద్రగట్ట మాజీ సర్పంచ్ హనుమంతరాయ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం వాయిదా ఎంపీడీవో రామారావు

**అమరాపురం జులై 24 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం నిర్వహించాల్సి ఉన్న మండల సాధారణ సర్వసభ్య సమావేశం కొన్నిఅనివార్యకారణాలవల్ల సమావేశం వాయిదావేయడం జరిగిందని ఎంపీడీవో రామారావు ఒప్రకటనలోతెలిపారు. తదుపరితేదీని త్వరలో ప్రకటిస్తామని ప్రజా ప్రతినిధులు అధికారులకు పత్రిక ప్రకటన ద్వారా ఆయన తెలిపారు.

# 26న మండల సర్వ సభ్య సమావేశం

**అగళి, జులై 24 ప్రభాతవార్త**

అగళి మండల ప్రజాపరిషత్ సర్వ సభ్యసమావేశ: ఈ నెల 26వ తేది ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనిర్వహిస్తామని ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిపి, జడ్పిటిసి సర్పంచులు, ఎంపిటిసిలు అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

# 26 నుండి మంత్రాలయనికి ఆర్టిసీ బస్ సర్వీస్ ప్రారంభం..

**ధర్మవరం రూరల్ జూలై 24 ప్రభాతవార్త**

ధర్మవరం నుండి మంత్రాలయ పుణ్యక్షేత్రానికి నూతన ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీస్ ను జూలై 26 నుండి ప్రారంభం కానున్నదని ధర్మవరం డిపో మేనేజర్ సత్యనారాయణ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం డిపో నుండి మంత్రాలయనకు ఉదయం 5:15 నిమిషాలకు బయలుదేరి అనంతపురం, గుత్తి, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, మీదుగా మంత్రాలయమునకు 11:00 చేరుకుంటుందని తిరిగి 11:30 నిమిషాలకు అక్కడనుండి బయలుదేరి సాయంత్రం 5: 15 నిమిషాలకు ధర్మవరం చేరుకుంటుందని తెలిపారు.ఈ సర్వీసు నడపడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రజ్నలదరు మంత్రాలయ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకొనుటకు మంచి చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలియజేశారు.

# చౌడేశ్వరి జయంతి పూజల్లో గోరంట్ల దేవాంగులు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీమంత్రి నిమ్మల కిష్టప్ప దంపతులు**

**గోరంట్ల జులై 24 ప్రభాతవార్త**



పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి నిమ్మల కిష్టప్ప.

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవాలయం నందు ఆషాడ అమావాస్య చౌడేశ్వరి దేవి



పూజలకు హాజరైన దేవాంగ కుల బాంధవ్యులు.

జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న దేవాంగ కుల బాంధవులు ఆధ్వర్యంలో అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప హాజరయ్యారు. ఉదయం 10 నుండి శ్రీ చౌడేశ్వరి దేవి అలంకరణ అష్టోత్తర నామావళి లలితా సహస్రనామావళి కుంకుమార్చన వివిధ పూజలతో అమ్మవారికి ఘనంగా నిర్వహించారు అనంతరం వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న మహిళలు దేవాంగ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి జయంతి పండుగ సందర్భంగా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వ్యాప్తంగా ఉన్న దేవాంగ కుల బాంధవులు అయినా ఉద్యోగులు రాజకీయ నాయకులు నేత కార్మికులు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చగల ఏకైక నాయకుడు చంద్రబాబు

**దేశంలో మరెక్కడ లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు**




సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న తేదేపా నాయకులు

**రొద్దం. జులై 24 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అభివృద్ధి దిశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళుతున్నాడని ఇది మంచి ప్రభుత్వం దేశంలో మరెక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలుపరుస్తూ ఏడాది కాలంలోనే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలు అందజేశారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు 23వ బూతులో మాజీ జెడ్పిటిసి చిన్నపయ్య చంద్రమోళి యువ నాయకుడు శ్రీనాథ్ చౌదరి క్లస్టర్ ఇంచార్జ్ పైగేరి సిద్దన్నలు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి యోగక్షేమాలు కష్టసుఖాలు అడిగి తెలుసుకుని గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించారు ఇంకా ఏ ఏ పథకాలు అమలు చేయాలి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి అనే విషయాలపై ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి నియోజకవర్గ వ్యాప్తంగా మంత్రి సవిత చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంచిపెట్టారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ బడి ఈడు పిల్లలకు తల్లికి వందనం మహిళలకు ఉచిత సిలిండర్లు దేశంలో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని రాబోవు రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు కానున్నాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరుపాల్ నాయుడు క్రిష్టప్ప వి చంద్రశేఖర్ అక్బర్ చంద్ర రుద్ర ప్రసాద్ లక్ష్మీపతి నాగేంద్ర సురేష్ ముత్యాలు అంజనప్ప తదితరులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారి జయంతోత్సవం

**-వైభవంగా కోట చౌడేశ్వరిదేవి అమ్మవారి గ్రామోత్సవం**










కోట చౌడేశ్వరిదేవి అమ్మవారి ఉత్సవమూర్తి, ఉరగాద్రి చౌడేశ్వరిదేవి అమ్మవారి మూలవిరాట్, పురమానకట్ట చౌడేశ్వరి అమ్మవారి మూలవిరాట్, పెద్ద చౌడేశ్వరిదేవి అమ్మవారి మూలవిరాట్



కోట చౌడేశ్వరిదేవి అమ్మవారి గ్రామోత్సవం దృశ్యం

**ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త**

జగజ్జనని చౌడేశ్వరి అమ్మవారి జయంతోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ శుద్ధ అమావాస్య గురువారం ఉరవకొండలో అంత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని గాంధీ బజార్ ప్రాంతంలోని పురమానుకట్ట చౌడేశ్వరి, కుమ్మరి వీధిలోని కోట చౌడేశ్వరి, 4వ వార్డులోని పెద్ద చౌడేశ్వరిదేవి, 11వ వార్డులోని రామలింగ చౌడేశ్వరిదేవి, ఉరగాద్రి రామలింగ చౌడేశ్వరి, చౌడేశ్వరి కాలనీలోని చౌడేశ్వరిదేవి ఆలయాల్లో ఉదయం మోదలు రాత్రి వరకు అమ్మవారి మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, ప్రత్యేకాలంకరణలు, అర్చనలు, పల్లకీ సేవలు, మహామంగళహారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం కోట చౌడేశ్వరిదేవి అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. దారి పొడవునా అమ్మవారిని కీర్తిస్తూ భక్తులు చేసిన గాయాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం నుండి భక్తులతో ఆలయాలు కిటకిటలాడగా ప్రతి ఆలయంలోనూ భక్తులకు మధ్యాన్నం అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

## పీఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

### -అధ్యక్షులుగా జాన్, కార్యదర్శిగా సాయికుమార్

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త



పీఎస్ఎఫ్ మండల కమిటీ నాయకులు

ప్రోగ్రెస్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (పీఎస్ఎఫ్) ఉరవకొండ మండల నూతన కమిటీ ఎన్నికైంది. యూనియన్ నియోజకవర్గ కార్యదర్శి హిరణ్య ఆధ్వర్యంలో నూతన కమిటీను ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా జాన్, కార్యదర్శిగా సాయికుమార్, సహాయ కార్యదర్శిగా కుళ్లాయిస్వామి, ఉపాధ్యక్షులుగా ఆనంద్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్, మెస్ చార్జీలు పెంచాలని, వసతులను మెరుగుపర్చాలని, కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో తమ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాల విక్రయాలను పూర్తిగా నిషేదించాలని పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు.

## బ్లాంకెట్ సర్వే నిర్వహణపై శిక్షణ

బత్తలపల్లి, జూలై 24 ప్రభాతవార్త


బ్లాంకెట్ సర్వే శిక్షణ ఇస్తున్న పశువైద్యాధికారి

బత్తలపల్లి, తాడిమర్రి మండలాలలో రైతు సేవా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న పశుసంవర్ధక సహాయకులు కు బ్లాంకెట్ సర్వే నిర్వహణ పై స్థానిక పశువైద్యాశాలలో శిక్షణ ఇచ్చారు. గురువారం నిర్వహించిన బ్లాంకెట్ సర్వేశిక్షణలో పశుపోషణ జీవనోపాధిగా ఉన్న కుటుంబాలు కు సంబంధించి పాడిరైతులుయొక్క క్రెడిట్‌లు,పశుభీమా, పశువైద్యసేవలు, శాఖలో కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలు గురించి శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రం ఈనెల 25 వ తేది నుండి సెప్టెంబర్ 15వ తేదీలోపల ఆన్లైన్‌లో యాప్ ద్వారా పూర్తి చేయాలని కోరారు. అదేవిదంగా వర్షాలకారణంగా పాడి పశువుల కు వచ్చే అంటు వ్యాధులు గురించి జాగ్రత్త ఉంటూ పాడి రైతులు కు అందుబాటులో ఉండాలని కోరారు ఈకార్యక్రమంలో స్థానిక ప్రాంతీయ పశువైద్యాశాల ఏడి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ గురునాథ్రెడ్డి, తాడిమర్రి పశువైద్యులు డాక్టర్ యునస్, సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొన్న ద్విచక్ర వాహనం ఇరువురికి తీవ్రగాయాలు

బత్తలపల్లి, జూలై 24 ప్రభాతవార్త

ద్విచక్రవాహనంలో వస్తున్న వారి కళ్లల్లోకి దుమ్ముపడడంతో వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీ కొని ఇద్దరుతీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రమైన బత్తలపల్లిలో గురువారం చోటు చేసుకుంది. ప్రత్యక్షసాక్షులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి. దర్మవరం పట్టణం పాతూరుకు చెందిన ముక్తియార్ ఇరువురూ అనంతపురంలోని కరూరు వైశ్య బ్యాంకు నందు విధులు నిర్వహిస్తున్నారు. గురువారం విధులు ముగించుకుని స్వగ్రామాలకు ద్విచక్రవాహనంలో వస్తున్నారు. బత్తలపల్లిలోకి రాగానే గాలి వీచి కళ్లల్లోకి దుమ్ము పడడంతో వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడడంతో వారిని ఆవాటి ఆసుపత్రికి తరలించారు.

## నకిలీ, అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా నిఘా పెంచండి

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

### ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్, మద్యం దుకాణాలు, చెక్ పోస్టులు తనిఖీ

### ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిని నాటు సారా రహితంగా ప్రకటన

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త



ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్లో అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య


మద్యం దుకాణంలో అమ్మకాలను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

నకిలీ, అక్రమ మద్యం అమ్మకాలు జరగకుండా నిఘా పెంచాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు. గురువారం ఆయన ఉరవకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరాలు, నియంత్రణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మద్యం దుకాణాల్లో అమ్మకాలను పరిశీలించి సరిహద్దులోని ఎక్సైజ్ చెక్ పోస్టులను తనిఖీ చేశారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారా నిర్మూలనకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టి పూర్తిగా అరికట్టినందున స్టేషన్ పరిధిని నాటు సారా రహితంగా ప్రకటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతంలో పటిష్ట నిఘా ఉంచి కర్ణాటక నుంచి వచ్చే అక్రమ మద్యం పైన నిఘా పెంచి అమ్మకాలను నిరోధించాలని ఉరవకొండ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్రను ఆదేశించారు. ఎక్కడైనా ఎంఆర్‌పీకంటే తక్కువధరకు మద్యంఅమ్మకాలు జరుగుతున్నాయంటే అవి నకిలీ మద్యం అవ్వచ్చు కనుక అటువంటి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబర్ 14405 నకు తెలియపర్చాలని కోరారు. ఈ క్రమంలోనే ఆయన ఉరవకొండ, విడపనకల్లులోని పలు మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. మద్యం ధరల పట్టికను ఏర్పాటు చేశారా లేదా మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నారా అన్న అంశాలపై ఆరా తీశారు. అనంతరం విడపనకల్లు మండలం సరిహద్దు ప్రాంతంలో ఉన్న విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్ పోస్టులను తనిఖీచేసిన డిప్యూటీకమిషనర్ కర్ణాటకనుండి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని చెక్‌పోస్టు అధికారి శ్రీరాములు, ఎస్ఐవీరస్వామిను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీరామ్ ఉన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా వర్ధంతి వేడుకలు

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గుర్రం జాషువా 54వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనను నవయుగ కవిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అబూబకర్, కార్యదర్శి కుల్లాయిబాబు, లక్ష్మీనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు స్వర్ణంబ, షెక్షావలి, వెంకటేష్, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వ్యాఖ్యలు దారుణం


వైకాపా మహిళా నేతలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వం, ఆడబిడ్డ నిధి పథకం పట్ల మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని వైకాపా మహిళా నాయకులు విమర్శించారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వైస్ చైర్‌పర్సన్ వరలక్ష్మి, ఎంపిపి విశాలాక్షి తదితరులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కక్ష సాధింపు చర్యలు తారస్థాయికి చేరాయని విమర్శించారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పరిపాలన జరుగుతోందన్నారు. మాజీ ఎమ్మెల్యే రోజా పట్ల ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోనా మురళీధర్‌రెడ్డి, సివి రంగారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, గురుప్రసాద్‌యాదవ్, కన్వీనర్ గంగరాజు, మహమ్మద్‌షఫీ, కౌన్సిలర్లు శివ, వరదరాజులు, రమణ హసీనా, నాయకులు మురళి, వైబి కుమార్, హరినాథ్‌రెడ్డి, రావుఫ్, మహిళా నాయకులు డాక్టర్ శాంతిప్రియ, శ్రీదేవి, భాగ్యలక్ష్మి, లావణ్య, సత్యప్రియ, పుష్పవాణి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

గుత్తి, జూలై 24 ప్రభాతవార్త


పథకాల గురించి వివరిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గుత్తి ఆర్ఎస్‌లోని మూడవ వార్డులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, తదితర సంక్షేమ పథకాలు అమలు గురించి ప్రజలకు వివరించారు. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్రంలో ఖచ్చితంగా అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ ఎంకె చౌదరి, కార్యదర్శి ప్రసాద్, న్యాయవాది సోము, మాజీ కన్వీనర్ కృష్ణ, అబ్దుల్‌వహాబ్, తదితరులు పాల్గొన్నారు.

## నాగప్పల కట్ట పునర్నిర్మాణం

గుంతకల్లు, జూలై 24 ప్రభాతవార్త


కొత్తగా నిర్మించిన నాగప్పల కట్టను చూపుతున్న కౌన్సిలర్ చిన్నం పెద్ద వెంకటేశ్వర్లు

పట్టణంలోని 12వ వార్డులో శిథిలావస్థకు చేరిన నాగప్పల కట్టను ఆ వార్డు కౌన్సిలర్ చిన్నం పెద్ద వెంకటేశ్వర్లు కుమారుడు వైసిపి ఇన్‌చార్జ్ చిన్నం యల్లప్ప పునర్నిర్మించారు. పాతకట్టను పూర్తిగా తొలగించి కొత్తకట్టను నిర్మించారు. శ్రావణమాసం సందర్భంగా ఈనెల 31న నాగప్పల కట్టకు పూజా కార్యక్రమాలతో పాటు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం

గుంతకల్లు, జూలై 24 ప్రభాతవార్త


నగదు అందచేస్తున్న దృశ్యం

ఆనలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో ఓ నిరుపేద కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. పాత గుంతకల్లులోని బ్రహ్మయ్యస్వామి దేవాలయం దగ్గర నివాసముంటున్న బాష, బీబీ కుటుంబానికి చెందిన రఫీ (14) అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందాడు. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ గురువారం వారి నివాసం వద్దకు వెళ్లి 10 వేల నగదు అందచేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కేశవ, చక్రపాణి, సాయి పాల్గొన్నారు.

## బిసి బాలికల గురుకుల పాఠశాలలో ఆర్ఒ. వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

చిలమత్తూరు, జూలై 24 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం టేకులోడులో వున్న మహాత్మా జ్యోతిరావు పూలే బిసి బాలికల గురుకుల పాఠశాలలో తాగునీటి కోసం సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ కింద సిసిఎల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ హైదరాబాద్ వారు 1.70 లక్షలతో ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను డొనేట్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాహితీ గగన్ మహల్ అధ్యక్షుడు, న్యాయవాది జె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ జిల్లాలో అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎంతో కృషి చేస్తోందన్నారు. అనంతరం ఆయన రిబ్బన్ కత్తిరించి ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమలో గురుకులం ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకుల పాఠశాలకు ఆర్ఒ. ప్లాంట్ వితరణ

లేపాక్షి, జూలై 24 ప్రభాతవార్త


వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఎంజెపి ఏపి గురుకుల పాఠశాలకు సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సిపిఎల్ ప్రోడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఆర్ఓ ప్లాంట్‌ను అందచేశారు. ట్రస్ట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను దృష్టిలో వుంచుకొని 1.70 లక్షల విలువచేసే 1000 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఒ వాటర్‌ప్లాంట్‌ను పాఠశాలకు అందచేశామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్ఒ వాటర్‌ప్లాంట్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుందరరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయండి

### జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్


వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, జెసి

పుట్టపర్తి(కలెక్టరేట్),జులై 24 , ప్రభాతవార్త

బిఫోర్ బంగారు కుటుంబాల దత్తత తదితర ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో పి4, బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శి, గ్రామ సభలు ప్రభుత్వ పథకాలు సేవల ప్రజా స్పందనలు వంటి వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ వీసీ ద్వారా పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ వీడియో కన్ఫెరెన్సు హాలు జేసి అభిషేక్‌కుమార్‌తో కలసి జిల్లాకలెక్టర్ టిఎస్‌చేతన్ హాజరయ్యారు. వీసి అనంతరం జిల్లాకలెక్టర్ టిఎస్‌చేతన్ మాట్లాడుతూ....జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం, దాతల భాగస్వామ్యంతో కూడిన పీ4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్ ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, శి4పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు, గ్రామ సభలు, జనాభా నిర్వహణ వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీవో విజయ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్, ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, మైన్స్ శాఖ ఏడి ఓబుల్ రెడ్డి, డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం పరిశీలన

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్..


అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, జూలై 24, ప్రభాతవార్త

గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం ఎనిమిది రోజుల పాటు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టనున్న నేపథ్యంలో సంబంధిత వివరాలను బృందానికి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం, మినీ కాన్ఫరెన్స్ హాలు నందు..కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి పథకం అమలుపై జాతీయ కేంద్ర బృందం సభ్యులు దయాకర్ రెడ్డి, చూడామని రెడ్డి..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ కేంద్ర బృందం సభ్యులు ఈ నెల 25 నుండి ఆగస్టు 1 వ తేదీ వరకు అమరాపురము, గాండ్లపెంట , రామగిరి మూడు మండలాల్లో 8 గ్రామ పంచాయితీల్లో జాతీయస్థాయి కేంద్ర బృందం పర్యటించి గ్రామీణాభివృద్ధి పనులను లబ్ది దారులతో సమావేశమై, ప్రత్యక్షంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఉపాధి హామీ పనులు, పెన్షన్ పంపిణీ, మహిళా సంఘాల పనితీరు, హౌసింగ్, వాటర్‌షెడ్, గ్రామ పంచాయతీ పనితీరు మొదలైన అంశాలపై ఈ బృందం దృష్టిసారించనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖాధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై పూర్తి సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా, డిఆర్డీఏ, హౌసింగ్ పీడీలు నర్సయ్య, విజయ ప్రసాద్, వెంకట నారాయణ, డిపివో సమత తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి

### -జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

లేపాక్షి, జూలై 24 ప్రభాతవార్త


రీ సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్

మండలంలోని లేపాక్షి, కోడిపల్లి గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సర్వేయర్లకు సూచించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్య లక్ష్మిని సర్వే స్థితిగతులపై ఆరా తీశారు. సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. తహశీల్దార్ సౌజన్యలక్ష్మి పెనుగొండ, హిందూపురం మండలం నుండి లేపాక్షి మండల నుండి రీ సర్వే నిమిత్తం నియమించిన సర్వేయర్లు విధులకు హాజరు కావడం లేదని జెసి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రాంతాల నుండి మరికొందరు సర్వేయర్లను లేపాక్షికి పంపుతామని పేర్కొన్నారు.

## చిరుధాన్యాల పంటసాగుపై శిక్షణా కార్యక్రమం

గుడిబండ 24 ప్రభాతవార్త


శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని లోని వెలుగు కార్యాలయంలో రాగి, చిరుధాన్యాల పంట సాగుపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఏరువాక శాస్త్రవేత్త రామసుబ్బయ్య, మడకశిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణా మీనన్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాల వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు రైతులకు వివరించారు. అలాగే వేరుశనగ, కంది, మొక్కజొన్న, పత్తి, రాగి, కొర్ర పంటలలో సస్యరక్షణ, అదే విధంగా ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. శిక్షణలో భాగంగా వకుళ రకం రాగి, కొత్త కొర్ర రకం మినికిట్లను అభ్యుదయ రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి మాస్ ప్రాజెక్ట్ మేనేజర్ గోపాల్, సెర్ప్ ఎపిఎం తిప్పన్న, ఎఫ్పిఓ దేవరాజు, జడ్బిఎన్ఎఫ్ సిబ్బంది, రైతు సేవా కేంద్రం అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సిండికేట్ నగర్ లో ఘనంగా చౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలు


చౌడేశ్వరిదేవికి పూజలు నిర్వహించిన దృశ్యం

అనంతపురం రూరల్, జులై 24 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం రాచన పల్లి గ్రామపంచాయతీ సిండికేట్ నగర్ లో చౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. గురువారం చౌడేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రజలు మహిళలు చౌడేశ్వరి దేవి ఆలయం నుంచి బోనాలు ఎత్తుకొని గ్రామంలో వీధులలో తిరిగి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని స్వామివారి ఆశీస్సులు అందుకుని, అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు, అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## కట్టకిందపల్లిలో ఘనంగా చౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలు

అనంతపురం రూరల్, జులై 24 ప్రభాతవార్త


గ్రామంలోని చౌడేశ్వరిదేవిని అలంకరించిన దృశ్యం

అనంత రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామపంచాయతీలో చౌడేశ్వరి దేవి పుట్టినరోజు వేడుకలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు మహిళలు ఘనంగా నిర్వహించారు. గురువారం చౌడేశ్వరి దేవి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రజలు మహిళలు చౌడేశ్వరి దేవి ఆలయం నుంచి బోనాలు ఎత్తుకొని గ్రామంలో వీధులలో తిరిగి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని స్వామివారి ఆశీస్సులు అందుకుని, అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు, అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త మృతి

అనంతపురం రూరల్, జులై 24 ప్రభాతవార్త


మృతి చెందిన టిడిపి కార్యకర్త పార్థివ దేహాన్ని పరిశీలిస్తున్న టిడిపి నాయకులు.

అనంతపురం రూరల్ మండలం కందుకూరు పంచాయతీ కృష్ణంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోగుల నారాయణస్వామి 38 రోడ్డు ప్రమాదం మంగళవారం రాత్రి సమయంలో జరగా రోడ్డు ప్రమాదం జరిగిన కార్యకర్తను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించడం జరిగింది ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త మృతి చెందాడు. మిత్రునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. టిడిపి కార్యకర్త ముదుతీ చిన్న విషయం తెలుసుకున్న మండల క్లస్టర్ ఇంచార్జ్ రాగే మురళి మోహన్, మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలినాయుడు నాయుడు , రమేష్ తిరుపాలు, తిరుపతయ్య, సిపిఐ రామకృష్ణ , కొండారెడ్డి లు ప్రభుత్వ ఆసుపత్రికి వద్దకు వెళ్లి మూర్తి చెందిన టిడిపి కార్యకర్తను పరామర్శించి, మృతుని కుటుంబానికి ధైర్యాన్ని చెప్పి అధైర్య పడవద్దు మీకు తెలుగుదేశం పార్టీ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల నాయకులు అండగా ఉంటారని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని ధైర్యం చెప్పారు.

## పక్కాగా పీ4 సర్వే నిర్వహించాలి

### కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 కార్యదర్శి యు.హిదయతుల్లా


అనంతపురం రూరల్ జులై 24 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీలో పీ 4 సర్వే ప్రతి ఇంటికి వెళ్లి పక్కాగా నిర్వహించాలని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు హిదయాతుల్లా సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లులకు తెలియజేశారు. గురువారం గ్రామంలోని సచివాలయంలో ఆయన పీ 4 సర్వేపై సచివాలయ ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ తో గ్రామసభ నిర్వహించి పీ 4 సర్వే గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పీ 4 సర్వేను ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఈ సర్వే ను క్లుప్తంగా నిర్వహించి ఉన్న అంశాలను సర్వే యాప్ లో పొందుపరిచి ఈ సర్వేను పక్కాగా మూడవశించాలని ఆయన వారికి తెలియజేశారు. సర్వేలో ఎటువంటి సమస్యలు ఎదురైనా ఆ సమస్యలను సిబ్బంది తమ దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం, జూలై 24(ప్రభాతవార్త)

పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ఉన్న అన్నక్యాంటీన్ ను గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ ప్రమోద కుమార్ పరిశీలించారు. క్యాంటిన్లో అల్పాహారాన్ని, బోజనాలను పరిశీలించారు. అనంతరం భోజనం చేస్తున్న ప్రజల వద్దకు వెళ్లి వారిని పలుకరిస్తూ భోజనం రుచికరంగా ఉందా అంటూ నాణ్యత గురించి ఆరాతీశారు. ప్రజలకు నాణ్యమైన బోజనం, అల్పాహారాన్ని అందించాలని ఆయన సూచించారు. అన్నక్యాంటీన్ నాణ్యమైన భోజనం ఉంటుందని గ్రామీణప్రాంతాల ప్రజలు కూడా వస్తుం టారన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బోజనం అందించాలన్నారు.



అన్నక్యాంటీన్లో బోజనం ఎలా ఉందని ప్రజలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ ప్రమోద కుమార్

